త్యాగ ఫలాలు.. స్వేచ్ఛా సౌరభాలు

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో వక్తలు మాట్లాడుతూ ఎందరో యోధులు బ్రిటీష్ దుర్మార్గ పాలనను ఎదిరించి దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించేలా పోరాడారని అన్నారు. త్యాగధనులు అందించిన స్వతంత్ర ఫలాలను పొందుతున్న మనం దేశ అభ్యున్నతికి ప్రతి ఒక్కరం తోడ్పడాలన్నారు. ప్రతి ఒక్కరి స్వాతంత్ర్య సమరయోధుడిని స్మరించుకుని వారు చేసిన కృషిని గుర్తు చేసుకోవడం మన బాధ్యత అని తెలియజేశారు. త్యాగమూర్తులు అందించిన స్వాతంత్ర్యం అన్ని వర్గాలు పొందినప్పుడే వారి కల నెరవేరుతుందన్నారు. అనంతరం జాతీయ గీతం ఆలపించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కాగా చిన్నారుల ప్రత్యేక దుస్తులలో మెరిశారు.

– సాక్షి, నెట్‌వర్క్


సంబేపల్లె: పెద్దజంగంపల్లెలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు


పుల్లంపేట: తహసీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది


రాయచోటి జగదాంబసెంటర్: వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా తదితరులు


రైల్వేకోడూరు అర్బన్: వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణలో నాయకులు, కార్యకర్తలు


రాజంపేట: రాజ్యసభ సభ్యుడు మేడా కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో వైఎస్సార్‌సీపీ నాయకులు


రాయచోటి టౌన్: జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ రాజమ్మ


చిన్నమండెం: ఎంపీడీఓ కార్యాలయంలో..


పెనగలూరు: ఎంపీడీఓ కార్యాలయంలో విద్యార్థులతో ప్రమాణం చేయిస్తున్న ఎంపీపీ సౌందర్య


రైల్వేకోడూరు అర్బన్: డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో..


రాజంపేట: జెండాను ఎగురవేస్తున్న చైర్మన్ పోలా శ్రీనివాసుల రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది


సిద్దవటం: బెటాలియన్‌లో మహాత్మాగాంధీకి నివాళి అర్పిస్తున్న కమాండెంటు ఆనందరెడ్డి


ఓబులవారిపల్లె: జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్, అధికారులు, నాయకులు


చిట్వేలి: నోటుపుస్తకాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్, మానవత సంస్థ సభ్యులు, ఉపాధ్యాయులు


ఒంటిమిట్ట: జాతీయ జెండాతో బైక్ యువకుల ర్యాలీ


నందలూరు: జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మేడా తదితరులు


వీరబల్లిలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు


రాయచోటి జగదాంబ సెంటర్: సీపీఐ జిల్లా కార్యాలయంలో..


రాజంపేట రూరల్: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆకేపాటి, నాయకులు, కార్యకర్తలు


లక్కిరెడ్డిపల్లె: జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఎంపీపీ సుదర్శన్ రెడ్డి తదితరులు


రాయచోటి: వేడుకలలో పాల్గొన్న ఐఏఎస్ అధికారి సునీత్ కుమార్ రెడ్డి


రాజంపేట: జెండాకు గౌరవ వందనం చేస్తున్న జడ్జి ప్రవీణ్‌కుమార్


రాజంపేట: సబ్ కలెక్టరేట్‌లో జెండాను ఎగురవేస్తున్న సబ్ కలెక్టర్ భావన


రాజంపేట రూరల్: ఏరియా ఆసుపత్రిలో జెండా ఎగురవేస్తున్న డాక్టర్ అనిల్ కుమార్


సిద్దవటం: అటవీశాఖ కార్యాలయంలో జాతీయ పతాకానికి వందన స్వీకారం చేస్తున్న రేంజర్ కళావతి


గాలివీడు: జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎస్ఐ రామకృష్ణ


సిద్దవటం: పార్వతీపురం ఎస్‌పీబీవీడీ సభా హైస్కూల్‌లో పిరమిడ్ విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు

క్లుప్తంగా

శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు

రాయచోటి టౌన్ : అన్నమయ్య జిల్లా ప్రజలకు రాష్ట్ర వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి శ్రీ కృష్ణాష్టమి తెలియజేశారు. శనివారం శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఆయన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్ముడు దేవుడిగానే కాకుండా ఓ సమగ్ర వ్యక్తిత్వం, తత్వవేత్త, నాయకుడిగా, యోధుడిగా, మిత్రుడిగా దార్శనికుడిగా సమాజాన్ని ఏక కాలంలో ప్రభావితం చేశాడని తెలిపారు. అలాగే శాంతి, సహనం, ప్రేమ, స్నేహం, నాయకత్వం, ప్రకృతి ప్రేమ వంటి విలువల సమాహారమే శ్రీ కృష్ణుడు పరమాత్ముడు అయ్యాడన్నారు. అనిశ్చితిలో ఉన్న వారికి ధైర్యం, దిశ, భయాలు ఉన్న వారికి బలం ఇచ్చే పేరే శ్రీ కృష్ణపరమాత్ముడు అని పేర్కొన్నారు. ప్రజలందరూ శుభసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపితే చర్యలు


వీఆర్వోకు సూచనలిస్తున్న తహసీల్దార్

సాక్షి ఎఫెక్ట్..

గాలివీడు : అక్రమంగా గుట్టల్లో మట్టి తవ్వకాలు జరిపితే చర్యలు తప్పవని తహసీల్దార్ భాగ్యలత హెచ్చరించారు. ఈనెల 14వ తేదీన సాక్షి దినపత్రికలో 'గుట్టలు లేపేస్తున్నారు..లక్షలు గడిస్తున్నారు!' అనే శీర్షికతో వెలువడిన కథనానికి తహసీల్దార్ భాగ్యలత స్పందించారు. ఆమె గుర్రాలమిట్ట వద్ద మట్టి తవ్వకాలు జరిపిన ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గుట్టలు, చెరువులను తవ్వి అక్రమంగా మట్టి తరలిస్తూ పర్యావరణానికి హాని కలిగిస్తే సహించేది లేదన్నారు. అనుమతులు లేని, నిబంధనలు పాటించని మట్టి తవ్వకాలపై ప్రత్యేక నిఘా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక వీఆర్వో అల్లాబకాష్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ


పంపిణీకి సిద్ధంగా ఉన్న దుప్పట్లు

వీరబల్లి : మండలంలోని గుర్రప్పగారిపల్లి పంచాయతీ కొత్తవడ్డిపల్లిలోని ప్రాథమిక, అంగన్‌వాడీ పాఠశాలల విద్యార్థులకు అదే పంచాయతీ కోనేటివాండ్లపల్లికి చెందిన ఆర్.కృష్ణంరాజు దుప్పట్లు వితరణ చేశారు. ఈ దుప్పట్లను శుక్రవారం హెచ్‌ఎం వెంకటరమణ విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్‌దుర్గా, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పరామర్శ


ఆవుల కుటుంబాన్ని పరామర్శిస్తున్న పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

సంబేపల్లె : వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకుడు, దేవపట్ల సర్పంచ్ ఆవుల వేణుగోపాల్ రెడ్డి ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి శుక్రవారం మండల పరిధిలోని దేవపట్ల గ్రామం ఆవులవాండ్లపల్లెలోని ఆవుల వేణుగోపాల్‌రెడ్డి మృతిపై సంతాపం తెలిపారు. అనంతరం కుటుంబసభ్యులు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డిలను మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు.

నివాళి


మృతదేహానికి నివాళులర్పిస్తున్న కొరముట్ల

రైల్వేకోడూరు అర్బన్ : మండలంలోని శెట్టిగుంట పంచాయతీ లక్ష్మిగారిపల్లి గ్రామంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు పత్తి పెంచలయ్య భార్య ప్రత్యూష (22) ఆకస్మిక మృతి చెందడంతో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు శుక్రవారం ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అలాగే కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, సీహెచ్ రమేష్‌లు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ


పీవీ రాధాకృష్ణ

రాజంపేట రూరల్ : రాజంపేట అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ఫైర్ ఆఫీసర్‌గా పీవీ రాధాకృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన పుట్టపర్తి నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కె.మాబు సుభాన్ అనంతపురం జిల్లా కదిరి అగ్నిమాపక కేంద్రానికి బదిలీపై వెళ్లారు.

జెడ్‌హెచ్‌డీసీ భూములు అమ్మకూడదు


జెడ్‌హెచ్‌డీసీ భూములు పరిశీలిస్తున్న తహసీల్దార్ యామినీ రెడ్డి, సిబ్బంది

ఓబులవారిపల్లె : జెడ్‌హెచ్‌డీసీ భూములు సాగు చేసుకుని జీవించేందుకు దళితులకు ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని, ఈ భూములు విక్రయించరాదని తహసీల్దార్ యామినీ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జెడ్‌హెచ్‌డీసీ భూములలో ఆక్రమణలకు పాల్పడ్డ గుంజపల్లి నాగరత్నమ్మ భూమిని రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నాగరత్నమ్మతో మాట్లాడుతూ మీకు భూమి ఏ విధంగా వచ్చింది అన్ని వివరాలు తెలియజేయాలని, తదుపరి విలేకరులతో మాట్లాడుతూ జెడ్‌హెచ్‌డీసీ భూములు కార్పొరేషన్ ద్వారా ఎస్సీలకు సాగు చేసుకునేందుకు ప్రభుత్వం భూములు ఇవ్వడం జరిగిందని, వాటిని అక్రమంగా క్రయ విక్రయాలు జరిపితే సంబంధిత శాఖ వారు తీసుకునే చర్యలకు బాధ్యులవుతారన్నారు. కార్యక్రమంలో సర్వే నాగలక్ష్మీ, వీఆర్‌ఓ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి


కూడలిలో ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న పోలీసులు

లక్కిరెడ్డిపల్లి : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని ట్రైనీ ఎస్ఐ సుష్మిత పేర్కొన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లి మూడురోడ్ల కూడలిలో ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. లక్కిరెడ్డిపల్లి మూడు రోడ్ల కూడలిలో ఉదయం, సాయంత్రం ప్రజలు గుంపులుగుంపులుగా ఉండరాదని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు మస్తానయ్య, గోపినాథ్, కానిస్టేబుల్ నరసయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు.

గుర్రంకొండ కోటలో పర్యాటకుల సందడి

గుర్రంకొండ : చారిత్రాత్మక గుర్రంకొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యాటకుల సందడి నెలకొంది. శుక్రవారం ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు, విద్యార్థులు కోట వద్దకు చేరుకొన్నారు. ఉదయం నుంచి సాయంకాలం వరకు కోటలో ఉల్లాసంగా గడిపి కోటలోని విశేషాలను తిలకించారు. జిల్లాలోని పలు పాఠశాలలకు చెందిన యాజమాన్యాలు తమ పిల్లల్ని బస్సుల ద్వారా గుర్రంకొండ కోటకు తీసుకొచ్చి ఇక్కడి ప్రాచీన కట్టడాలు గురించి వారికి తెలియజేశారు. పర్యాటకుల రాకతో కోటలో సందడి వాతావరణం కనిపించింది.

నోటుపుస్తకాలు, బ్యాగుల పంపిణీ


బ్యాగు, నోటుపుస్తకాలు పంపిణీ చేసిన ఎస్‌పీఐసీ కంపెనీ ప్రతినిధులు

చిన్నమండెం : స్పిక్ అండ్ గ్రీన్‌స్టార్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కలిబండ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం నోటు పుస్తకాలు, బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఎగ్జిక్యూటివ్ మార్కెటింగ్ ఆఫీసర్ మస్తాన్, సీనియర్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రాజశేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు తమ వంతు తోడ్పాటుగా బ్యాగులు, పుస్తకాలను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మణి శివాని ఏజెన్సీస్ ఎరువుల దుకాణ యజమాని శంకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, కంపెనీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

స్త్రీ శక్తి పథకం ప్రారంభం



రాజంపేట : ఆర్టీసీ డిపోలో శుక్రవారం సాయంత్రం స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళల ఉచిత బస్సు ప్రయాణాన్ని సబ్‌కలెక్టర్ భావన ప్రారంభించారు. అనంతరం బస్సులో ప్రయాణించారు. కార్యక్రమంలో తహసీల్దారు పీరుమున్నీ, రాజంపేట పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు, డిపో మేనేజరు జి.రమణయ్య, పీవో కృష్ణమూర్తి, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

లైట్ల ఆవిష్కరణ

ఒంటిమిట్ట(సిద్దవటం) : మండల కేంద్రమైన ఒంటిమిట్ట గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఒంటిమిట్ట సర్పంచ్ సుజాత, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర నినాదాలను చూపే ఎల్‌ఈడీ లైట్ బోర్డులను ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా ఎంపీడీఓ సుజాత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రజలకు పారిశుద్ధ్య కార్యక్రమాలను వివరించడం కోసం నూతనంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పసుపులేటి భారతి, వార్డు మెంబర్లు అనంతయ్య, సుధాకర్, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం

రాయచోటి టౌన్ : అన్నం పరబ్రహ్మ స్వరూపమని రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాయచోటి శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో శ్రీ వినాయక బోర్ వెల్స్ యజమాని సహదేవరెడ్డి దాతృత్వంలో భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన సతీసమేతంగా వచ్చి భక్తులకు అన్నప్రసాదాలను వడ్డించారు. వీరికి ఆలయ ఈఓ డివి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. వారి పేరున స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.